మూడవరోజు అస్థుల తీసుటకై లలితా, ఆనందు లిద్దరు శ్మశానమునకు వెళ్ళిరి. ఆరోజెవరు జ్ఞాతులురాలేదు. అస్థులన్నింటి నొకచోటజేర్చి నొక వస్త్రమందు కట్టుకొని చేరువగల నదియందు కలుపుటకు వెడలిరి. నదీమతల్లి పాపమీ లలితావతల్లి దుఃఖమును పశమించుటకో యనునట్టుల పరుచుండెను 'యీ ప్రపంచ పీఠమునుండి నేడు నీవుపోవుచున్నావా ?' యంచు రెండు దుఃఖబాష్పములు విడిచెను లలిత. యీమె దుఃఖమునకా వదిన తల్లికిగూడ సంతోషము కల్గకపోలేదు కాని గంభీరముచే దుఃఖము వెళ్ళడింపక లలితాదేవి విడిచిన అస్థులమోసికొనిపోయి యెచట కేగెనో తెలియదు.

ఆనందుడు బాలుడు. భవిష్యద్వర్తమాన పరిస్థితుల జ్ఞానము అయోమయముగా నుండెను.

పదియవరోజు స్వజాతీయ పెద్దమనుష్యులు కొందరువచ్చి పలకరించి దుఃఖించకూడదని బోధచేసి ముందు జరుగు కార్య కర్తవ్యముగ ఆలోచించి విచారించిరి. లలిత తననిస్సహాయ స్థితిని తెల్య జేసెను. కాని యీ పెద్దలు శాస్త్రములన్నిటిని ముందుపెట్టి అన్నదానము పిండకు వారలకైనా యివ్వకనిచో గొప్ప నరకము ప్రాప్తించునని భయపెట్టిరి.

హైందవ నారీమణులు విధి, నరకము అనగనే భయ

చూచేవరకు నాకంటినీళ్లు ఆగలేదు. ఏమిట రవీందా! వాళ్లీ జీవితం. అందుకుండి నడుస్తున్నంత సేపూ, పెళ్ళిళ్ళు, అందులోని భోగం మేళాలు, జాతులు, వాళ్లవిపరీతపు చర్యలు, భార్యలు నా పడి ఒకవిధమైన మబ్బు ఆకాశాన్నావరించినట్లు వారు చేసే కృత్యాలు మొదలైనవి నాకళ్లల్లో మెరిసాయి ఈవిధి అనే దొకటి సృష్టించబడటువంటి వారేకదా అనుకున్నాను. అలాపోతుండగా. అకస్మాత్తుగా ఒక విగ్రహం కన్పట్టది. నేనాశ్చర్యపోయాను. వెంటనే నా కాలేజీ జీవితం, నా ఇంటి ప్రక్కన ఉన్నవారి జీవిత స్ఫురణకొచ్చాయి. ఆమెనన్ను తన హస్తసంజ్ఞతో పిలిచింది. పోకుండా ఉండలేకపోయాను. లోపలికి వెళ్ళిం తరువాత ఒ కుర్చీలో కూలబడ్డాను.

"ఏంజానకీ—నీ జీవితం! —"

"జాను. 'ప్రభాకరం ఆ నెలరోజులు నాపద్ద ఉండిపోయాడా' ఆరోజునుంచి నేనతన్నే పెళ్లాడతాను కాని యీ వృత్తి వద్దని నేను మాఅమ్మతో పంతంపట్టిన దానిగురించి రోజూ జరిగే సంఘటనలు తెలుసుగా?"

"ఆఁ! తరువాత ?"

"ఏమున్నది—కన్నతల్లి గంగపాలు కావటం జరిగింది. ఆమె చెప్పినమాటలన్నీ ఇప్పుడనుభవంలోకి వస్తున్నాయి. ఆరోజు

సీ॥ క్షితిని స్త్రీలోలుడని గేలి సేతురనుచు
చింతగలదేమొ కైలాస శిఖరమకట
వీడగాలేవా ? గిరిరాజు వినుతిసేయ
డంచునల్గితివో ? చాలు నించుకేని
సందియంబొందబోకుము యిందుధరుడ !

సీ॥ అరయనేకాంత మందున నాలతాంగి !
గొనుట కిష్టంబులేకున్న వినుము; కన్య
తండ్రినడుగంగ రాదొకో తప్పుతోచ
మిత్రులకునైన దెలుపగా మేలుగాదె
మూగిగాశివ ! దినములు పుచ్చుజను నె ।

సీ॥ అండచేర్చిననీవు దాననుమతింప
కున్నె; తన్ను దావచ్చిన కన్నెపడచు
అద్రిరాజు సమ్మతి పడియుతివనిడడె
లంపటంబయిరాదె కైలాసమునకు ॥

సీ॥ అఖిలలోకావనంబును నాశ్రితావ
లీమనోరథ సిద్ధియు నౌమహాత్మ !
కాన నీమానమునువీడి కాంతగూడి
వేగసుఖములనందుమో నాగభూష ॥

—చొల్లేటి నృసింహ శర్మ పహాపురం.

# నా డైరీలోని కొన్ని పేజీలు

* పొట్లపల్లి రామారావుగారు.

మసక మసక చీకటి. పడమటి సంధ్యారుణచ్ఛాయలు సునాయుగా గోచరిస్తున్నాయి. వరిమడి నలుపక్కలాగుండి, పెద్ద ప్రకాశిస్తుంది. ఆకాశంపైని నక్షత్రాలు వాటి డలో నవ్వుతూ చూచుకుంటున్నాయి. దూరాన! ఊళ్ళోనుండి గిన్నెలో నీటి కసిగ పోసిన పసిడిముద్దలాకనపడుతోంది. ఆవులు మెడలోని గంటలతో శ్రావ్యంగా చప్పుడు చేస్తున్నాయి. రాముడు ఆవుల వెనక పాటలు పాడుతున్నాడు.

" మా చేను పండాలె
మాగాదె నిండాలె
మాఅమ్మ పెట్టాలె
మాకడుపు నిండాలె "

" యిపుడు యెవరు పెడతున్నారు రాముడూ అన్నం పెట్టేవాళ్ళెవరంలేదా అన్నాను ? " వరిగట్టుకు వరిగివున్న నన్ను చూచివవ్వి, సిగ్గుతో కృంగిపోయాడు.

ఏమి మాట్లాడవేం ?

